గోలకమీద బాల్చీతాడు కిర్ కిర్ మంటూ జారింది. బుళుక్కుమని బాల్చీ మునిగి మళ్ళీ కిర్ కిర్ మంటూ పైకి వచ్చింది. కమల నీటిని అందుకొని బిందెలోకి వంచుకుంది. ఎర్రగా కందిన చేతులతో చెమటలు కారుతున్న చెంపల్ని తుడుచుకొని మళ్ళీ బాల్చీ నూతిలోకి వదిలింది. ఎదురుగా బాదం చెట్టుమీది నుండి సూర్యకిరణాలు కమల కళ్ళల్లోకి సూటిగా గుచ్చేయి. బాల్చీ టపా మని నూతి గట్టుకి కొట్టుకొంది.

“ఒసే కమలా, ఇంకా ఎంతసేపే. బియ్యం కడిగి ఏ ఝాము మైందీ?...అబ్బబ్బా కుంపట్లో రా వెయ్యవా...ఓ మొద్దూ, ఆ నీళ్ళలా పడేసి వీణ్ణి అవతలికి తీసికెళ్ళు. ఐనా ఏ పని చెప్తే అక్కడే నమ్మా పాతుకుపోవడం! ఒక్క మనిషిని నానా అవస్థా పడుతున్నా ఇంట్లో ఎవ్వరికీ లక్ష్యం లేదు. ఎందుకుంటుందీ? రక్త సంబంధమైతేకదా అయ్యో అమ్మ కష్టపడుతోందే అనీ, తోడపుట్టినవాళ్ళనీ బాధా అభిమానమూను. పరాయివాళ్లు చేయించుకోడానికే కాని...”బిందె తీసికొచ్చి వంటింట్లో పెట్టింది కమల. సవతితల్లి ధోరణి ఇలాగే సాగిపోతుందని ఆమెకి తెలుసు. రెండేళ్ళ తమ్ముణ్ణి చంక నేసుకుని హాల్లోకి నడిచింది. పెద్దగడియారం అప్పుడే ఎనిమిది చూపిస్తోంది. ఇంకొక్క గంటలో పరీక్షహాల్లో ఉండాలి తను. లెక్కలంటే మొట్టమొదటి నుండీ భయం తనకి. దానికి తగినట్లే పొద్దుటి నుండి ఒక్కసారికూడా పుస్తకం ముట్టుకొన్న పాపాన్న పోలేదు. కుర్చీలో పడి ఉన్న పుస్తకాన్ని అందుకొంది కమల.

‘హిహిహిహీ’ తమ్ముడు ఎప్పుడు కుర్చీ ఎక్కాడో కిందపడి గుక్క తిప్పుకోకుండా ఏడుస్తున్నాడు. పుస్తకం పడేసి వాణ్ణి ఎత్తుకొని ఊరుకోబెట్టబోయింది కమల.

“అయ్యో. పిల్లాణ్ణి చంపేస్తావు లే! వెధవ చదువు చట్టుబండలు గానూ. ఆడదానివి చదివి ఏం వెలగబెడ్తావే” అంటూ ఒక్క మొట్టు మొట్టి పిల్లాణ్ణి కమల చేతుల్లోంచి గుంజుకుని పిన్ని తీసికెళ్ళిపోయింది. కమల కళ్ళల్లో నీటిబిందువులన్నీ మేఘాలై చూపుని అడ్డేసేయి. నిర్ఘాంతపోయి నిలబడిపోయిన కమల పిన్ని అరుపుతో తెప్పరిల్లి వంటింటివైపు పరిగెట్టింది. ‘బిందె తీసికెళ్ళి కొళాయిదగ్గర మంచినీళ్లు పట్టుకురా’ అంటూ ఆర్డరు జారీ చేసింది. కమల యాంత్రికంగా బిందె తీసికొని నడిచింది. కొళాయిదగ్గర మహిళలు క్యూలో నిలబడి అర్థంలేని దెబ్బలాటలతో మునిగి తేలుతున్నారు. ఐదూ పదీ పదిహేను నిమిషాలూ అరగంటా గడిచిపోయాయి. కమల వంతు రాలేదింకా. అయ్యో తొమ్మిదై ఉంటుందా అన్న ఆలోచన వచ్చింది కమలకి. లెక్కల పరీక్ష పేపర్లోని అంకెలు పెద్దవై పెద్ద పెద్దవై రాక్షసి తలకాయలంతంతై తనని దడిపిస్తున్నట్లనిపించింది కమలకి. కళ్ళు చీకట్లు కమ్మేయి.

‘ఇదిగో ఏమిటమ్మాయీ అలా మీదపడుతావు’ అని సనాలు చెయ్యబోయి ‘అయ్యో ఈపిల్ల పడిపోతోందర్రో’ అంటూపట్టుకొంది కమలకి ముందునిల్చున్న ఆవిడ. నలుగురూ నీళ్లు మొహంమీద జల్లేరు. కాస్త తేరుకొన్న కమల దృష్టిపథంలో లెక్కల పరీక్ష మెదిలింది మళ్ళీ. ‘టైం ఎంతఅవుతుందండీ?’

‘తొమ్మిది అవుతుందమ్మా ఏం?’

‘అయ్యో లెక్కలపరీక్ష’ అంది కమల గుండెలమీద చెయ్యి ఉంచుకుని.

‘ఎవరదీ కమలా’ అంటూ సీతమ్మగారు వచ్చింది రంగంలోకి.

‘అదేమిటే కమలా...ఇవాళ నీకు పరీక్ష కదూ! మా పిల్లలు అప్పుడే వెళ్ళిపోయారు. నువ్వింకా ఇక్కడే ఉన్నావా’ అని ‘అయినా దాని మనస్సెలా ఒప్పుతోందో కాని పరీక్షనాడు కూడా రాయిలాగ కూర్చుని పసిపిల్ల చేత పని చేయించుకొంటోందమ్మా’

‘ఎవరమ్మా తల్లీ!’

‘తల్లి ఉంటే దానికీ గతెందుకు వస్తుందమ్మా. ఏదో సామెత చెప్తారే తల్లి లేకపోతే తండ్రి పినతండ్రితో సమానమని — అల్లాగ తల్లిని దేవుడు దూరం చేస్తే సవతితల్లి వచ్చి తండ్రిని ఆ పిల్లకి కాకుండా చేసిం’దని నిట్టూర్పు విడిచి ‘అయినా కమలా అలాగ నిలబడితే ఎలాగే......ఎవరినైనా కాస్త ముందు నీళ్ళు పట్టుకొంటానని అడగాలి కానీ...అడగందే అమ్మఅయినా పెట్టదట’ అంటూ సీతమ్మగారు నీళ్ళు పట్టుకొంటున్న ఆవిడతో ఇచ్చకాలాడి బిందె కమల బిందెలోకి వంచి ‘ఊఁ. త్వరగా వెళ్ళు. నీళ్లు మీ పిన్ని మొహాన్న కొట్టి పరీక్ష కెళ్లమ్మా’ అంది. కమల ఆవిడకి మనస్సులోనే జోహార్లర్పించి బిందె చంక నేసుకొంది. “నోరూ వాయీ లేని పిల్లమ్మా. ఇలాగే నెట్టి చాకిరీ చేస్తూ కూడా మంచి మార్కులతో పేసవుతుంది. మా వాళ్ళూ ఉన్నారు, మొప్పెద్దులా మెక్కబెట్టి చదవండ్రా అంటే మూడేసేళ్లు ఒక్కొక్క క్లాసులో దండయాత్రలు కొడుతూ...అయినా దీని చేతులిరగా. పందికొక్కులాగ కూర్చొని పసిపిల్ల చేత పని చేయించుకొంటుంది’ అంది సీతమ్మగారు మెటికలు విరుస్తూ. “ఆ, ఇంకెన్నాళ్ళు లెండి. ఈ అమ్మాయి పెళ్లి అయి అత్తారింటికెళ్ళిపోతే తెగులు చప్పగా కుదురుతుంది. పడ్డవాళ్ళెప్పుడు చెడ్డవాళ్లు కారు పిన్నిగారూ...మా కామాక్షి పుట్టింట్లో నానా అవస్థ పడిందా-అత్తారింటో ఎంత హాయిగా ఉందనుకొన్నారూ...తల్లి లేనిలోటు దానికి మొగుడూ అత్తగారూ తీర్చేరు. పురిటికి కూడా పుట్టింటి మొహం చూడదు’ అని సుబ్బమ్మగారు అంటూఉండడం నీళ్ల బిందెతో ఇంటిగుమ్మం ఎక్కుతున్న కమల చెవిని పడింది.

> ఒకరు—మీ రంత లావుగా ఉండడానికి కారణం ఏమిటండీ?
>
> వేరొకరు—నేను ఎప్పుడూ భోజనం చెయ్యనండి.
>
> కొ. సుమతీ, బంగారుతల్లి (ఏనుగులమహల్)

“ఇంకా పరీక్షకి వెళ్ళలేదూ’ అన్నాడు తండ్రి వంటింటి గుమ్మంలో నిల్చుని.

“ఇదిగో వెడుతున్నా”

‘అన్నం చాగూ మాత్రం అయ్యాయి. తింటే తినిపో’ అంది పిన్ని.

‘టైం అయిపోయింది. వచ్చి తింటా’నంటూ పరిగెట్టింది కమల హాల్లోకి.

“చూసేరా దాని విరగబాటు. ఇదంతా మీముందు నన్ను చులకన చెయ్యడానికేగా. అన్నం తినడానికికూడా టైం లేకుండా నాకు పనిచేస్తున్నట్లు మీ రనుకోవాలనేగా. అయినా ఇలాగ తిండికూడా మాని ఆ చదువు వెలగబెట్టి ఏం చేస్తుందనీ. పెళ్ళయ్యాక మాలాగ ఈ పొయ్యిదగ్గర పాతుకుపోవడమేగా. ఏ పల్లెటూర్లోనో పడితే ఇల్లలుక్కుంటూ పేడ పిసుక్కుంటూ...” ఈ ధోరణి ఇంతవరకూ పెన్నూ పెన్సిలూ తీసికొని వీధిగడియ తీస్తున్న కమల వినవలసి వచ్చింది.

* * *

అన్ని ఆటంకాలలోనూ పరీక్ష బాగానే వ్రాసింది కమల. ఆరాత్రి పడుకోబోతూ చల్లని చందమామని చూస్తూ అనుకొంది— సవతితల్లివల్ల తండ్రికి దూరమైన తనని భర్త ఆదరంగా చూసుకొంటాడనీ, తను అసలు పెళ్ళి అయ్యాక పురిటికికూడా పుట్టింటి మొహం చూడకూడదనీ......

* * *

పెళ్ళిచేసి ఇంట్లోంచి పంపించేయాలన్న సవతితల్లి కోరికా, పెళ్ళిచేసుకొని సవతి తల్లి బారినుండి తప్పించుకోవాలనుకొన్న కమల కోరికాకూడా నెరవేరేయి. కమల పెళ్లి నిశ్చయమైంది. అత్తవారిది పల్లెటూరు. పాడీ పంటా ఇల్లూ వాకిలీ గల కుటుంబం. భర్త ఆట్టే చదువుకోకపోయినా పొలం ఇల్లూ అవీ చూసుకొంటాడు. కమల రెండవ కోడలు. పెదకోడలు లక్ష్మి ఆమె భర్తా పట్నంలో ఉద్యోగపు ఊర్లో ఉంటారు. ఇంకా బడికిపోయే మరుదులూ ఆడబిడ్డలూ ఉన్నారు. పెళ్లిలో తమవల్ల లోపాలు జరిగినా భర్తా అత్తగారూ తనని ఏమీ అనకపోవడంచూసి వాళ్ళ ఉదార స్వభావానికి కమల ఎంతో పొంగిపోయింది. పెళ్లిలో తోడికోడలు లక్ష్మి తనమీద చూపించిన ఆదరంలోని జాలి కొంచెం

వింతగా అనిపించినా, కొత్తకోడల్ని చూడడానికి వచ్చిన అమ్మలక్కల్లో ఎదురింటి ఇల్లాలు ఎవరూ లేకుండా చూసి 'బంగార బొమ్మలాగ ఉన్నావమ్మా. చూడూ... మీ అత్తగారు చూస్తే ఏం బోధిస్తున్నానో అనుకొంటుంది కర్మ...నీ భర్తని నీవాడిగా చేసుకో అమ్మా...వెడతాను తల్లీ...ఏమీ అనుకోకు" అని చెప్పటం చూసి కమల ఆశ్చర్యపోయింది.

కోడలిగా కమలకి పని ఎక్కువే ఉండేది. ప్రొద్దున్నే లేచి నీళ్ళపొయ్యి వెలిగించి, పాలు పిండి దాలిమీద పెట్టి, భర్తకి కాఫీ చేసి ఇచ్చి, మజ్జిగ చేసి వెన్నతీసి, పిల్లలను చద్దన్నాలు పెట్టి వాళ్ళకు నీళ్ళు పోసి బట్టలు వేసి స్కూళ్ళకు పంపేది. తర్వాత నీళ్ళు పోసుకొని మావగారి పూజగది తుడిచి నీళ్ళుజల్లి ముగ్గుపెట్టి, అన్నీ తోమి పెట్టి, పువ్వులు కోసి పూజ సామగ్రి అంతా సమకూర్చేది. తర్వాత అత్తగారికి కూరలు తరిగి, బిందెతీసికొని కాలవకెళ్ళి ఇంటికి కావలసిన మంచినీళ్ళన్నీ మోసుకొచ్చేది. మధ్యాహ్నం భోజనాలు పూర్తి అయ్యేసరికి ఒంటిగంట కొట్టేది. మళ్ళీ పిల్లలకి అన్నాలూ, కాఫీల దగ్గరనుండి సాయంత్రం వంటా భోజనానంతరం ఇల్లు కడగడం, పాలు తోడేయడంవరకూ కమల పనే! రాత్రి పదిన్నర దాటేవరకూ కమలకి భర్తతో మాట్లాడేందుకే వీలు చిక్కేది కాదు. అతడుకూడా స్నేహితులతో తిరుగుతూ పదకొండు గంటలు అయితేనే కాని ఇల్లు పట్టేవాడు కాదు. భర్తతో మాట్లాడే ఆ కొద్ది గడియలకోసం ఆమె రోజంతా నిరీక్షించేది.

"నువ్వు పని ఎక్కువని మా వదినలాగ గొణగకుండా చేసుకొనిపోతూ ఉండడం మా అమ్మా నాన్నకీ ఎంత సంతోషంగా ఉందనుకొన్నావూ. నీలాంటి కోడలు రావడం తమ అదృష్టమనుకొంటున్నారు వాళ్లు" అన్నాడతను ఒకరోజు.

పని ఎక్కువనీ, అది తను చెయ్యలేదను కాని ఆనాడు తోడికోడలు ఎదురింటి ఇల్లాలూ తనమీద జాలిచూపే రనిపించింది కమలకి. కాని పుట్టింట్లోనే తను విశ్రాంతి లేని పనికి అలవాటుపడింది.

"మరి...మరి...మీరో" అంది తను సిగ్గుపడుతూ.

"నీవు అందరిలాంటిదానవు కాదు కమలా. నీలో ప్రత్యేకత ఉంది" అన్నాడతను కమల తల నిమురుతూ. పొంగిపోయింది తనా మాటలకి. అత్తమామల మెప్పు భర్త మెప్పూ బడసిన తనకంటే అదృష్టవంతురాలు ఉండదనుకొంది. కాని అదృష్టమూ, తృప్తీకూడా తాత్కాలికమే అయ్యాయి.

కమల నీళ్ళుపోసుకొందని విని అత్తగారెంతో సంతోషించింది.

ఆశాజీవి

ఆనాడు కమలకి మల్లెపూలతో జడ వేసింది అత్తగారు. రాత్రి త్వరగా పని ముగించుకొని భర్తకి ఇష్టమైన చీర కట్టుకొని అతనికోసం చూస్తోంది కమల. అతడు ఎంతకీ రావడంలేదు. పదకొండు అయింది. కమలకి ఆవులింతలుకూడా వస్తున్నాయి. ఇంకా స్నేహితులేకాని భార్య గుర్తుకురాని భర్తని విసుక్కుంటూ, వస్తున్నాడేమోనని వీధి అరుగుదగ్గరకి వెళ్ళింది. ఎదురింటి ముందున్న వేపచెట్టు విరగబూసిన పూలతో గుప్పుమంది. ఆ మసక వెన్నెల్లో ఎదురింటి ఇల్లాలు తలుపుతీసి విస్తళ్లు పారేసి 'ఎవరూ కమలా' అంటూ దగ్గరకి వచ్చింది. 'మీ అత్తవారే మంత్రం వేసేరో కాని మాతో ఒక్కమాటైనా మాట్లాడవు కదే కమలా.' అంటూ ప్రారంభించి 'పువ్వులజడ వేసుకొన్నావా? లక్షణంగా లక్ష్మీదేవిలాగ ఉన్నావే తల్లి. రంభలాంటి నిన్ను ఇంట్లో పెట్టుకొని వాడి కదేం పొయ్యేకాలమో కాని' అంది ఆవిడ. కమల తెల్లబోయి చూసింది ఆవిడవైపు. 'నీ మొగుడింకా రాలేదు కదూ...' అని "ఎందుకొస్తాడూ. అయినా చదువుకొన్నదానివి. ఇంత అమాయకురాలివైతే ఎలాగ తల్లీ...నీ మొగుణ్ణి నీవు దిద్దుకోకపోతే ఎలాగా?"

"దిద్దుకోవడమా?" అంది కమల అర్థం చేసుకోలేక.

"అయ్యో వెర్రిపిల్లా. నీ మొహంచూస్తే నా కడుపు తరుక్కుపోతోందమ్మా. ఏం అత్తో, ఏం మామో. నీచేత చాకిరీ చేయించుకోడానికే కాని నీ బాగు కొంచెమైనా చూస్తున్నారా? అయినా వాళ్ళనని లాభంలేదులే! తిట్టేరు, బెదిరించేరు. అక్కడికీ లొంగకపోతే పెళ్లిచేస్తే బాగుపడతాడేమోనని పెళ్ళిచేసేరు. వాడే మరీ బరితెగించి పోయాడు. దానికిద్దరు పిల్లలు కూడానట."

కమలకి లోకం గిర్రున తిరిగిపోతోంది. అరుగు చివరకి పరిగెట్టి వాంతి చేసుకొంది. సావిట్లోకి వచ్చిన అత్తగారు ఈ సందడికి పరిగెట్టుకొచ్చి మొహంమీద నీళ్లు జల్లి 'పాడుదిష్టి. తాచుపాములాంటి జడ పువ్వులు కుట్టేసరికి అందరి కళ్ళూ నీమీదే పడ్డాయి.' అని తిట్టుకొంటూ "ఉట్టి మనిషివికూడా కాదు. ఇంతసేపు మేలుకొని వాళ్లతో వీళ్లతో ఏం కబుర్లవి? పోయి పడుకో' అంది.

కమల పక్కమీదికి ఒరిగిపోయింది కన్నీటితో తలగడా తడిసిపోయింది. తోడికోడలి జాలికీ, 'నీ భర్తని నీవాణ్ణి చేసుకో' అన్న మాటలకీ అర్థం ఇదా? కట్నం లేకుండా భూమీ పుట్రా ఉన్న సంబంధం వచ్చిందని పొంగిపోయిందప్పుడు. అత్తమామలు ఉదార స్వభావులని మురిసిపోయింది. ఆ ఉదారంలోని స్వార్థం ఇదేనా? అయినా నాలుగు నెలలుగా చూస్తున్నా స్నేహితులతో బాతాఖానీ అని భర్త అర్ధరాత్రి వరకూ తిరుగుతూఉంటే అమాయకంగా నమ్మిన తనబుద్ధిని నిందించుకొంది. ఊరందరికీ తెలిసిన భర్త ప్రవర్తన తాను పసికట్టలేక పోవడం తన తెలివితక్కువ తనమేనా అనిపించింది కమలకి.

అతడెప్పుడు వచ్చాడో అత్తరువాసన గుప్పున కొట్టింది. మంచంమీద కూర్చొని 'అమ్మాయిగారు పూలజడ వేసుకొంటే దిష్టి తగిలిందటగా' అన్నాడతను మీద చెయ్యి వేస్తూ. మొట్టమొదటిసారిగా కమలకి అతన్ని చూస్తే అసహ్యం వేసింది. అతన్ని దూరంగా తోసేస్తూ 'అందరిదిష్టీ తగిలింది కాని అసలు వారిదృష్టే కరవైంది' అంది నిట్టూరుస్తూ.

'కోపం వచ్చిందా? స్నేహితుల బాతాఖానీలో టైం తెలియలేదు.'

'ఎలా తెలుస్తుందీ? అందులో అలాంటి ఇలాంటి స్నేహితులు కారు; అంతరంగిక స్నేహితులు" అంది కసిగా.

'ఏమిటే వాగుడూ. నీకు మాట్లాడడం రాదనుకొన్నాను. సాధింపు కూడా చాతవునే' అన్నాడతడు కోపంగా.

కమలకి దుఃఖం పొంగిపొర్లింది. "నాలో ఏం లోపం ఉందని నన్నిలాగ బాధ పెడతారూ? నేనేం అపకారం చేసేను మీకు. అసలు నన్నెందుకు పెళ్లి చేసుకొన్నారూ? నీవు అందరిలాంటిదానవు కాదంటే స్వభావంలో అనుకొన్నాను. మీకు ఎందరో

డాక్టరుగా వుండండి!
ఇంటివద్దనున్నప్పుడు పోస్టల్ ట్యూషన్ ద్వారా ప్రభుత్వ రిజిష్టర్డు కాలేజినుండి డిప్లొమా పొందగలరు. ఉచిత ప్రాస్పెక్టస్‌నకు వ్రాయండి.
INDIAN HOMOEOPATHIC COLLEGE.
(A.M.W) Jullundur City.

* కుమారి మాత్రలు *
బహిష్టు సమయంలో అనేక బాధలు పడే స్త్రీలకు బాధలన్నీ తొలగించును సాదా : రు. 3
స్పెషల్ : రు. 5 అదనపు స్పెషల్ : 8/-
ఉత్తరాలు ఇంగ్లీషులోనే వ్రాయండి.
P Devce & Co (M-1) Calcutta-40.

ఉండగా నన్నెందు కిలా..." ఇంక కమలకి మాట రాలేదు. వెక్కి వెక్కి ఏడవడం మొదలుపెట్టింది. "నీకేదైనా ఫూనిందా? గిట్టనివాళ్లేదో చెప్తే నమ్మి నామీద ఎగురుతావేం...నోరుమూసుకుపడుకో" అంటూ అతను తన ప్రక్కమీదికెళ్లి పడుకొని

ఆశాజీవి

ఐదు నిముషాలలో నిద్రపోయాడు. ఆ రోజు కమలకళ్ళు మూతపడలేదు. ఆ కళ్ళలో నీరు కూడా ఇంకిపోలేదు.

*   *   *

కమలలో ఉత్సాహం ఉడిగిపోయింది. యాంత్రికంగా పనిచేస్తూ ఎన్నో పొరపాట్లు చేసేది. మనస్సులోని ఆలోచనలతో చెయ్యి

(51-వ పేజీ చూడండి)

రెక్సోనా సబ్బు మీ చర్మమును అతి సొగసుగానుంచును

[RP.164-X52 TL

ఆస్ట్రేలియాలోని రెక్సోనా ప్రొ.లి., తరఫున హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్ చే భారతదేశంలో తయారు చేయబడినది.

ఈ 100 రూ॥లు గెలిచాను, ఇది నీదే! అన్నాడు!'. అవ్వ 'బాగుంది! మీరంత మంచిపన్లు చేయకపోతే పందెం ఎలా గెలిచేవారు? ఏమైనా డబ్బుమీదే' అంది. ఎలాగైతేనేం పందెం గెలిచిన డబ్బుతో వాళ్ళు పండుగఘనంగా చేసుకున్నారు! కథ కంచికీ—మన మింటికీ! ★

ఆశాజీవి

(14-వ పేజీ తరువాయి)

వలసినపని మర-చిపోయేది. అందువల్ల అత్తగారు కూడా సవతితల్లికి ప్రియమైనదండకం వర్తించడం అరంభించింది. కాని ఈ దీవనలకి మొద్దుబారిన కమలమనస్సు బాధపడడం మానేసింది. కోడలు దగ్గర లేకపోతే కొడుకు ఇంకా పాడైపోతాడేమో నని కమల మామగారు ఆమెను పురిటికి పుట్టింటికి పంపలేదు. అందుకు కమల కూడా విచారించలేదు.

సవతితల్లి అత్తగారి సాధింపులు చలనరహితంగా సహించడం నేర్చుకొన్న కమల భర్తదగ్గర మాత్రం ఆ ఓర్పు చూపించలేకపోయేది. గాలి ఊదగా ఊదగా అంతా భరించి ఒక్కసారి బ్రద్దలయ్యే రబ్బరుబుడగలాగ ఉండిఉంది కమల ఉగ్గబట్టలేకపోయేది. నన్ను అన్యాయం చెయ్యవద్దని బతిమాలి ఏడ్చేది. ఒకొక్కసారి ఓర్పులేక భర్త ఉంచుకొన్నదానిని కసిదీరా తిట్టేది మరొక్కొక్కసారి భర్తనే తిట్టేది. అతడు మొదట్లో మాటలతో నోరుమూయించేవాడు. క్రమంగా చెయ్యి చేసుకోవడం కూడా మొదలుపెట్టేశు. క్రాపు మెరిసేటట్లు దువ్వుకొని, సిల్కులాల్చీ జరీకండువా వేసుకొని సెంటుపూసుకొని రాత్రి తొమ్మిదిదాటేక వీధిగుమ్మం దాటిపోయే భర్తని కటకటాలలోంచీ కనిపించేటంతవరకూ, కన్నీరు అడ్డుపడేంతవరకూ నిండు మూలాలు కమల చూస్తూ నిట్టూర్పులు విడుస్తూ ఉండేది.

ఒక శుభవేళ కమల కొడుకుని కన్నది. పిల్లవాడిని చూసైనా భర్త తనవైపు తిరుగుతాడని ఆశపడింది కమల. కాని భర్త కొడుకు మీదకూడా అంత మమత చూపించకపోవడంతో ఆమె పూర్తిగా అధైర్యపడింది.

ఆనాడు పిల్లవాడికి పాలిస్తూ ఉంటే ఎదురింటి ఆవిడ పరిగెట్టుకొచ్చి చూడూ. మీ ఆయన ఉంచుకొన్న వీరమ్మ ఇలాగ వెళుతోంది. చూస్తావా'అంటూ వీధి వరకూ తీసి

గుణము లక్షలాదులు నుపయోగించు సాధారణము పాకెట్లు పొదుపు తీపు ఉప్పు
నంజన్‌గూడు పండ్లపొడి
I.D.L.ఔషధయుక్తమైనది: పండ్లసంకటములను అణచును
నమ్మకమైన ఆయుర్‌వేద ఔషధములు
అల్‌మంత్రి — నరముల బలవృద్ధి టానిక్
ఓజోలా — ఆరోగ్యమును వృద్ధిపరచును
బృంగామలక తైలము
సోల్ ఏజంట్లు: యునైటెడ్ కన్సర్న్. మదరాసు.1. హైదరాబాద్, విజయవాడ, బంబాయి.19

నంజన్‌గూడు ఔషధములకు ఒక టవునుకు ఒక స్టాకిస్టును ఆహ్వానించెదము.

జమ్మివారి లివర్‌క్యూర్
పిల్లల లివర్, స్ప్లీన్ వ్యాధులకు

నెలవారి మకాములు

పసిపాపల లివర్ & స్ప్లీన్ వ్యాధుల విషయంలో మా ఖాతాదార్ల సుఖ, సౌఖ్యముల నిమిత్తము, మా డాక్టరుగారు యీ క్రింది ప్రదేశములలో ప్రతి నెల నిర్ణీతమైన తేదీలలోను, గంటలలోను, తగిన సలహాలిచ్చుటకై హాజరులో నుండగలరు.

స్థలము	తేదీ	వేళలు	అడ్రసు
నెల్లూరు	6	ఉ॥ 9 నుండి 12	అజంత హోటల్, ట్రంక్ రోడ్.
సికిందరాబాద్	8	ఉ॥ 9 నుండి 12 సా॥ 3 నుండి 5	తాజ్ మహల్ హోటల్, సరోజినీ దేవి రోడ్.
హైదరాబాద్	26	ఉ॥ 9 నుండి 12 సా॥ 3 నుండి 5	న్యూ తాజ్ మహల్ హోటల్, (లాడ్జింగ్ సెక్షన్) ఓల్డ్ ఇండియా కాఫీ హౌస్, రెసిడెన్సీ రోడ్.
తెనాలి	12	ఉ॥ 9 నుండి 11	కన్యకాపరమేశ్వరీ సత్రం.
చీరాల	13	సా॥ 3 నుండి 6	రాజ్ మహల్ లాడ్జి, రైల్వేస్టేషన్ దగ్గర
గుంటూరు	14	ఉ॥ 9 నుండి 12	మె॥ మెడికల్ స్టోర్సు, కొత్తపేట.
గుడివాడ	15	ఉ॥ 9 నుండి 11	మె॥ ప్రభాత్ మెడికల్ స్టోర్సు.
మచిలీపట్నం	16	ఉ॥ 9 నుండి 12	మె॥ఆనందఫార్మసీ, మెయిన్‌రోడ్
భీమవరం	18	మ॥ 1 నుండి 3	మె॥ ప్రసాద్ సన్సు కంపెనీ, కెమిస్టులు.
రాజమండ్రి	19	ఉ॥ 9 నుండి 12	మె॥ఈశ్వరదాస్ &కంపెనీ, ఏజెంట్స జాండుకంపెనీ, 3/101, ఇన్నీస్‌పేట
కాకినాడ	20	ఉ॥ 9 నుండి 11	మె॥ వి. ఎల్. మూర్తి & సన్ మార్కెట్ రోడ్.
విశాఖపట్టణం	21	ఉ॥ 9 నుండి 11	శాంతిభవన్, లాడ్జింగ్‌హౌస్, మెయిన్‌రోడు.
మదనపల్లి	28	ఉ॥ 9 నుండి 11	మె॥ హాయగ్రీవ షాప్.
చిత్తూరు	30 వ తేది	ఉ॥ 9 నుండి 11	ఓరియంటల్ లాడ్జి, హైరోడ్.
తిరుపతి	30 వ తేది	సా॥ 3 నుండి 5	డాక్టర్ ఆర్. గోపీనాధ్, 333, నేతాజీరోడ్.

జమ్మి వెంకటరమణయ్య & సన్సు,
మద్రాసు - 4.

బ్రాంచీలు : నెం. 17/283, హిందివీధి, గాంధీనగర్, బకింగ్ హాంపేట పోస్టు, విజయవాడ-2. | ఓరుగంటివారి వీధి, విజయనగరం సిటీ.

ఆశాజీవి

కళ్లీ చూపించింది. నల్లగా సిద్దిలాగ పెద్ద జై, కీవుడంత పొంగుగా, పువ్వునదుమూ మగ ర ఘదులాగ విగుముకొని నవుస్తూ వడుతోంది వీరమ్మ. కమల హృదయం భగభగమండిపోయింది పచ్చిబాలింత శక్తిలేక వెళ్ళలేకపోయిందే కాని దాని మొహాన్ని నాలుగూ పెట్టాలనిపించింది కమలకి. ఆరాత్రి తాను దేవుడి పటానికి వేసిన మల్లెపూలదండ తీసుకొని అత్తగారు ఘుమఘుమలతో భర్త గది దాటుతూ ఉంటే సహించలేక పోయింది కమల.

'ఆగండి ఆదండ దేవుడికోసం గుచ్చేను. తీసికెళ్ల వద్దు!'

'పోగుమ్మయ్యా, నా ఇష్టం'

30 ఏళ్లనుంచి డాల్డా శ్రేష్ఠతను మెచ్చినవారు వేనకువేలు

మీకుటుంబము ఎందుకు వెనుక బడాలి ?



డాల్డా శుద్ధమైనది. అది అతి శుద్ధమైన కాయగూరల నూనెలనుంచి తయారు చేయబడినది డాల్డా పుష్టికరమైనది! అది ఆరోగ్యము కోసం విటమిన్లు చేర్చబడి నట్టిది.

డాల్డాతో వండిన కూరలు, వేపుళ్లు, పోపు వేసిన పచ్చళ్లు చాలా రుచికరంగా నుండును వేనకు వేలు గృహిణులు తమ వంటలన్నిటికీ డాల్డాను ఎన్నుకొంటున్నారు, ఆశ్చర్యం కాదు. మీ కుటుంబమునకు కూడా అట్టి దివ్యమైనది అక్కర్లేదా ?

డాల్డా వనస్పతి

హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి

DL 54 X52TL

'మీ ఇష్టం! సిగ్గులేకపోతే సరి.. దానికి పువ్వులే తక్కువ. నల్లగా సిద్దిలాగ మగరాయుడిలాగ ఉంది. పగలు చూస్తే రాత్రి కల్లోకి వస్తుంది పాపిష్టి వాలకం.'

"నీ కన్నా వెయ్యిరెట్లు బాగుంది. నీ మొహం చూస్తే పాపాలన్నీ చుట్టుకొంటాయి."

"అలాంటివాళ్లెందుకు పెళ్లాడేరూ? పెళ్లి చేసుకొనే ముందు ఈ బుద్ధేమైందీ?..." ఆమె ఏడుపులోకి దిగింది. "పిల్లాడి మొహమైనా చూడండి. వాణ్ణి చూసైనా..."

"ఏడ్చేవ్. దార్లోతే"

కమలకు మొండిపట్టుదల ఎక్కువైంది.

ఏమైనా లేవను. మిమ్మల్ని వాళ్ల వెళ్ళనివ్వను."

"ఒళ్లు చీరేస్తాను. జాగ్రత్త లే. ఆట్టే వాగదు."

కమల కదలలేదు. అతడొక్కతోపుతోస్తే పడిపోయి మళ్ళీ పరిగెట్టి కెళ్లి అతడు కాళ్లు కదల్చలేకుండా గట్టిగా పెనవేసుకొన్నది. కాళ్ళతో ఫడీ ఫడీ తన్ని చేతిబలం కొద్దీ కొట్టి, గుప్పెడి బిగించి చేతుల మీదా జబ్బల మీదా గుద్ది నిర్దయగా పచ్చి బాలింతని తన్నేసి 'ఇప్పుడు తీరిగ్గా ఏడు' అంటూ అతడు బయటికి వెళ్ళిపోయాడు.

అత్తగారు లేవదీసి మంచంమీద పడుకోబెడుతూ "వాడు ఇంట్లోవున్న కాస్సేపూ అలాగ మాటలని మనస్సు విరిచేస్తావు. అయినా మగవాడిని అంతేసిమాటలంటే పడతాడా? కొడతానంటే కొట్టడూ" అని గొణుక్కుంటూ వెళ్లిపోయింది.

కమలకి ఏడుపు రాలేదు. చిన్నప్పటినుండీ కష్టాలనే చవిచూచిన తను అత్తవారింట్లో సుఖపడతాననుకొంది. పుట్టింటిపరిస్థితుల నించి తప్పించుకొని తాను భర్తకి అతుక్కుపోవాలనుకొంది. కాపరానికొచ్చిన కొత్తలో విరామంలేని పనివున్నా ఉన్నకొద్ది అవకాశంలో అతన్ని దగ్గరకు చేర్చుకోవాలని ప్రయత్నించింది. ఆ అనుబంధమూ సాన్నిహిత్యము ఏర్పడకుండానే తనమనస్సు విరిగిపోయింది. ఎవరి కోసం తానీ ఇంట్లో ఉండడం? తను బతికేం ప్రయోజనం? మళ్లె దండలేని స్వామి ఫోటో బోసిగా కనబడింది.

"వెంకటరమణమూర్తీ నన్ను తీసికొనిపో" అని మనసారా దణ్ణం పెట్టుకోబోయింది కమల. పసివాడు కేర్ కేర్ మని గుక్కపట్టేడు. వాణ్ణి అడాల్లోకి తీసికొని పాలిస్తూ వాడి మొహం చూసింది. భర్తా సవతితల్లీ పరాయివాళ్లు కనుక తన్ను ఆదరంగా చూడలేదు. వీడు తన రక్తం పంచుకొని పుట్టేడు కనుక తనని తప్పక చూస్తాడు అనుకొంది కమల. వాడిఒళ్లు నిమురుతూ వీడికోసం తను బతకాలి. వాడివల్ల తనకీఇంట్లో స్థానం ఏర్పడింది. వాళ్ల నాన్నలాగ కాక వీడు బుద్ధిమంతుడై పెద్దచదువులుచదివి, ఉద్యోగాలు చేసి మా అమ్మ నన్ను కష్టపడి



ఏమ్ పిల్లా' అల్లాంటి పిచ్చపిచ్చ నవలలు చదవకపోతేనేం?
శుభ్రంగా ఈ రేడియో వినరాదూ'?

చిత్రకారుడు. గాదిరాజు రామకృష్ణంరాజు (గొల్లలకోడేరు)

పెంచిందని పువ్వుల్లో పెట్టి పూజిస్తాడు. వాడు పెద్దవాడై తనని గౌరవిస్తూ తండ్రి అంటే లెక్కలేనట్లు ప్రవర్తిస్తే భర్తకి బుద్ధి వస్తుందనుకొంది కమల.

* * *

భర్తమీద మనస్సు విరిగిపోయిన కమల కొడుకే తానై కళ్లలో పెట్టుకొని పెంచింది.

కాలచక్రంలో పాతికేళ్లు గడచిపోయాయి. కమల కమలమ్మగారిలాగ మారింది. కొడుకు పెద్దచదువులు చదివి మంచి ఉద్యోగం సంపాదించాడు. గొప్పింటి పిల్లని పెళ్లి చేసుకొన్నాడు. కాని తండ్రిని లెక్కలేనట్లు చూసి తనని గౌరవించాలనే కమలమ్మ ఆశ తీరకుండానే ఆమెభర్త పరలోకానికి పయనమయ్యాడు.

కోడలు రను కాపరానికి వచ్చిన కొత్తలో తాను పడిన బాధలు జ్ఞాపకంవచ్చి రమని ఏపనీ ముట్టుకోనిచ్చేది కాదు. ఏ కలతా లేకుండా కొడుకూ కోడలూ హాయిగా గడపాలని ఆమె కోరిక. వాళ్లని సినిమాలకీ షికారుకీ పంపించి తాను ఇంటిపనంతా మీదవేసుకొనేది. వాళ్లిద్దరూ ఇంట్లో ఉన్నప్పుడు తాను ఎదురుగా వెళ్లడంకూడా వారి సరదాలకి అంతరాయమేమోనని సాధ్యమైనంత వరకూ వంటింటినుండి ఇవతలికి వచ్చేదే కాదు. వారి ఏకాంతానికి భంగం కలుగుతుందేమోనని తనకి అలవాటు లేకపోయినా పొరుగిళ్లకి పేత్తనాలకెళ్లేది. దీనివల్ల ప్రాణపదంగా పెంచుకొన్న కొడుకుతో ఒకొక్క రోజు ఒక్క ముక్కకూడా మాట్లాడే అవకాశం లభించకపోయినా ఆ బాధని అవలీలగా భరించగలిగేది కమలమ్మ. ఆమెకి కావలసినది తమలాగ కాక కొడుకూ కోడలూ చిలకాగోరువంకల్లాగా కలిసిపోవడం.

కాని కమలమ్మ ఇచ్చిన అలుసుతో కోడలు క్రమంగా నెత్తికెక్కి కూర్చుంది ఆమెకి భర్త అన్నా అత్తగారన్నా గౌరవం పోయింది. భర్త డబ్బు సంపాదించే మనిషిగానూ, అత్తగారు పనిమనిషిగానూ ఆమె అభిప్రాయపడి నిర్లక్ష్యంగా ప్రవర్తించేది. ఈ నిర్లక్ష్యాన్ని చిన్నతనమనీ ఒక్క నలుసు పుడితే బాధ్యత తెలుస్తుందనీ కమలమ్మ సరిపుచ్చుకొంది.

ఒక శుభముహూర్తంలో కమలమ్మకి మనవడు పుట్టేడు. కానీ కోడలిలో తానాశించిన మార్పేమీ కనబడకపోగా ఇంటి బాధ్యతతోపాటు పిల్లవాడి బాధ్యత కూడా తనమీదనే వేసి కొడుకూ కోడలూ విహారాలకి వెడుతూ ఉండడం కమలమ్మకి కష్టంగానే అనిపించేది.

చిన్నతనంనుండీ ఊపిరి సలపని చాకిరీయే తప్ప మరొక ప్రపంచం ఎరుగని

కమలమ్మకి చుట్టుపక్కల ఇళ్లాళ్లు తీర్థయాత్రలని బయలుదేరుతూ ఉంటే తానూ కొన్నాళ్ళు సంసారాన్ని మరిచి వారితోబాటు వెళ్లి భగవంతుని సేవ చేసుకోవాలనిపించింది. కొడుకుతో ఈ విషయం ప్రస్తావించాలనుకున్నదామె. ఎప్పుడూ భార్యతో సరసాలాడుతూ గడిపే కొడుకు ఆమెకు ఏకాంతంగా లభించడమే కష్టమైంది. వీలు చూసుకొని కమలమ్మ తన మనస్సులోని కోరిక చెప్పుకొంది కొడుకుతో.

"నీ ఆరోగ్యం సరిగ్గా లేదమ్మా. ఈ వయస్సులో యాత్రలకి తట్టుకోలేవు. పైగా నువ్వు వెళ్లిపోతే ఇంట్లో ఎలాగా?"

యాత్రలకి వెళ్ళేందుకు అడ్డువచ్చే అనారోగ్యం చాకిరీకి అడ్డురాదు గాబోలు.

'నీవు వెళ్లిపోతే ఇంట్లో ఎలాగ' అనడంలో 'ఈ చాకిరీ ఎవరు చేస్తారూ' అనే అర్థం గోచరించిందామెకు. 'ఇంట్లో ఎలాగ'

ఆశాజీవి

అనేబదులు 'మాకెలాగ' అన్నా కొంచెం తృప్తిపడేదేమో! తను ఇంట్లో లేకపోతే పనికి కష్టం. అంతేనా? అనిపించిందామెకు.

"అది కాదురా నాయనా. నేనూ పెద్దదాన్ని అయిపోయానా? ఇప్పుడున్న ఓపిక ఇంకొన్నాళ్లకి అసలే ఉండదు. కనుక ఏదో దేవుడూ దేవతా అని చూసుకోవాలా?"

"ఆс. తీర్థయాత్రలకి వెడితేనే దేవుడు దయ్యమూనా. ఇంట్లోనే పూజలు చేసుకో. అంతేకాక ప్రస్తుతం తీర్థయాత్రలంటే ఏ రెండువందలో నీకివ్వాలి. క్రిందటి నెల రమకి టిష్యూచీర కొన్నానా? ఈ నెల బాబుకి తోపుడుబండీ కొన్నానా.. "

కమలమ్మ దృష్టి కొడుకునుండి గోడవైపుకి మళ్ళింది. ఎదురుగా వెంకటరమణమూర్తి పటం గాలికి అల్లల్లాడుతోంది. ఆమె నెమ్మదిగా నడిచి వసారాలోకి వెళ్ళిపోయి మంచం మీద నిర్లిప్తంగా కూర్చుంది. ఆమె ఆలోచనలు స్థంభించిపోయాయి.

"వెధవా! క్యూటెక్స్ పారబోస్తున్నావా" అంటూ దబదబా మనవడిని కోడలు బాదేస్తూ ఉంటే వాడు గొల్లోమని గుక్కపట్టడంతో కమలమ్మ ఈలోకంలోకి వచ్చింది. గబగబా వెళ్ళి "వాణ్ణి ఇలాగ తే" అంటూ తీసుకొని ఒళ్లో పడుకోబెట్టుకుని సముదాయిస్తూ నిద్రపొగొట్టింది. నిద్రలో కూడా వెక్కుతున్న వాడిమీద చెయ్యి వేసి అమాయకంగా ఉన్న వాడి మొహం చూస్తూ కమలమ్మ అనుకొంది- వీడు పెరిగి పెద్దవాడై తనని తీర్థయాత్రలన్నిటికీ తీసికెడతాడని. ★

లేదు, నిశ్చయంగా అటుచేయరు !

కాని, చాలా అప్రతిష్ఠ గలిగించునట్టి పూర్తిగా నెరిసిన శిరోజాలుగల తలతో జీవితం ఎవరికైనా తరుచు ఆశాభంగముతో విసుగుగానుండును.

విజ్ఞానం, అద్భుత మార్పులను గలిగించిన ఈనాటి ప్రపంచంలో నెరిసిన శిరోజాలగురించి ఎవ్వరూ చింతించ నక్కర్లేదు. ఎందుచేతననగా శిరోజాలను నలుపుచేయునట్టి దివ్యమైన తలనూనె "లోమ" అతి సురక్షితంగాను, అతి త్వరితంగాను మీ శిరోజాలను యౌవనవంత మొనర్చే సాధన. "లోమ" యొక్క మనోహరమైన పరిమళం లక్షలాది జనులకు ప్రీతిపది. అందుచేతనే శిరోజాలను నలుపుచేసే తదితర సాధనలన్నింటిలో అది ప్రాముఖ్యతగా అగ్రస్థానమును వహించియున్నది.

పొగసుగా నుండుటకు

లోమ

రాసి తల దువ్వుకోండి

సోల్ ఏజెంట్లు: ఎమ్. ఎమ్ ఖంభట్ వాలా
అహమదాబాద్ 1, భారత దేశం

ఏజెంట్లు: సి. నరోత్తమ్ అండ్ కొ.
బొంబాయి-2.

TEL

మద్రాసు ఏజంట్లు మెసర్సు బలభాయ్ & కంపెని. మద్రాసు. [illegible]
మెసర్సు ఎం. ఎం. ఖంభట్ వాలా అహమ్మదాబాదు వారిని సంప్రదించండి. శ్రీకాకుళం స్టాకిస్టు:
శ్రీకృష్ణ మెడికల్ & జనరల్ స్టోర్సు, పాలకొండ రోడ్, శ్రీకాకుళం.